## ఆన్‌లైన్‌లో డబుల్‌బెడ్‌రూం అప్లికేషన్

హైదరాబాద్, సెప్టెంబరు 8,ప్రభాతవార్త : ఎన్నికలు సమీపిస్తున్న వేళ సర్కారు డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పంపిణీ వేగవంతం చేసింది.ఈక్రమంలో ఇప్పటికే దరఖాస్తులు స్వీకరించి ..అర్హులైన వారికి పంపిణీ షురూ చేసింది. అయితే ఈడబుల్‌బెడ్‌రూం ఇండ్ల కోసం భారీ మొత్తంలో దరఖాస్తులు పోటెత్తాయి. అయితే మీరు స్కీంకు అప్లై చేశారా? మీకు వస్తుందో లేదోఅని ఆలోచిస్తున్నారా ?అయితే ఇది మీకోసమే సింపుల్‌గా ఆన్‌లైన్‌లో మీడబుల్‌బెడ్‌రూం అప్లికేషన్ స్టేటస్ చెక్ చేసుకునని అర్హుల జాబితాలో మీరు ఉన్నారో లేదో తెలుసుకోండి. మొదటగా తెలంగాణ మీసేవా పోర్టల్ అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్ళాలి. ఆతర్వాత హోమ్ పేజీని క్రిందికి స్కోల్ చేసి "కెనో యువర్ అప్లికేషన్ స్టేటస్"అనే అప్షన్‌పై క్లిక్ చేయాలి. అప్పుడు ఓపెన్ అయిన పేజీమీద అప్లికేషన్ నెంబర్‌ను నమోదు చేయాలి. అనంతరం అక్కడ వచ్చిన క్యాప్చాను ఎంటర్ చేయాలి అంతే ఆతర్వాత మీ ఫోన్ లేదా కంప్యూటర్ స్క్రీన్‌పై డబుల్ బెడ్‌రూం అప్లికేషన్ స్టేటస్ కనిపిస్తుంది. ఇలా సింపుల్‌గా మీ అప్లికేషన్ స్టేటస్ తెలుసుకుని మీకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు వచ్చిందో లేదో తెలుసుకోవచ్చు.

## జూపార్కులోని జంతువులను దత్తత తీసుకున్న నార్డ్ అంగ్లియా ఎడ్యుకేనల్ గ్రూప్

చార్మినార్,సెప్టెంబరు 8 ప్రభాతవార్త : హైదరబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కులోని జంతువుల దత్తత కోసం నార్డ్ అంగ్లియా ఎడ్యుకేషనల్ (గ్రూప్ ఆఫ్ ఒక్రిడ్జి ఇంటర్నేషనల్ స్కూల్స్ యాజమాన్యం పదిహేను లక్షల రూపాయల చెక్కును శుక్రవారం జూపార్కు డైరెక్టర్ వి.ఎస్.ఎన్.వి. ప్రసాద్,జూపార్కు క్యూరేటర్ డాక్టర్.సునీల్ ఎస్.హీరామత్‌లకు అందజేసింది.ఈ కార్యక్రమంలో నార్డ్ అంగి ్లయా ఎడ్యుకేషనల్ (గ్రూప్ ఆఫ్ ఒక్రిడ్జి ఇంటర్నేషనల్ స్కూల్స్ సీనియర్ మేనేజర్ మొయిటరీ సెన్,అసిస్టెంట్ మేనేజర్ గోవిందతో పాటు పలువురు పాల్గొన్నారు.



హైదరాబాద్ వార్త

# వెంటాడుతున్న వైరల్ వ్యాధులు

**ఎక్కువగా దగ్గు, జలుబు, గొంతునొప్పి, జ్వరపీడితులు**

**కొద్ది మందిలో తగ్గినట్లే తగ్గి మళ్లీ విజృంభన**

**వాతావరణ కాలుష్యం గాలిలో తేమ వల్లేనంటున్న వైద్యులు**



హైదరాబాద్, సెప్టెంబరు 8,ప్రభాతవార్త: రెండు వారాలుగా ఒకటే దగ్గు.. ఎన్ని ముందులు వాడినా తగ్గం లేదు.. కాసేపు ఉపశమనం వచ్చినట్లే వచ్చి మళ్ళీ వస్తుంది. ఇదీ ప్రస్తుతం గ్రేటర్‌లో అత్యధికులు అనుభవిస్తున్న సమస్య. దగ్గు గొంతి నొప్పి సమస్యతోపాటు జ్వరం కూడా వస్తుండటంతో అసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. వైద్యుల వద్దకు వెళితే టెస్టులమీద టెస్టులు చేస్తూ అంతా మామూలే అని తేల్చుతున్నారు. మరోవైపు జ్వరంతో బాధపడేవారు కూడా రోజుల తరబడి అస్వస్థతకు గురవుతున్నారు. చాలామంది జ్వరం,దగ్గు, గొంతినొప్పితో ,ఆయాసం వంటి శ్వాసకోస వ్యాధులతో బాధపడుతున్నారు. ఈవ్యాధులు యాంటీబయోటిక్స్‌కు త్వరగా లొంగడం లేదు. వారం, రెండు వారాలపాటు మందులు వాడాల్సి వస్తుంది. సీజన్‌కు అనుగుణంగా వైరస్ మార్పులు చెందుతుండటం, ఎక్కువ సమయం ఇంట్లో గడపడటం, రోగనిరోధకశక్తి స్థాయి తగ్గడం వల్ల చాలామంది వైరస్ బారిన పడుతున్నారు. ప్రస్తుతం నెలకొన్న వాతావరణ కాలుష్యం కారణంగా వ్యాధులు ప్రభలుతున్నాయని వైద్యులు చెబుతన్నారు. గాలిలో తేమ వాతావరణ కాలుష్యం వల్ల గొంతులో మార్పులు చోటు చేసుకుంటున్నట్లు తెలుపుతున్నారు.

**ఇతర సమస్యలు కూడా..** వైరల్ ఫీవర్స్‌తోపాటు ఇతర వైరస్, బాక్టీరియాల ద్వారా సంక్రమించే జబ్బులు నుంచి కోలుకుపేందుకు ఎక్కువ రోజులు పడుతుంది. గతంలో రెండు రోజుల చికిత్స తీసుకున్న సమస్యకు ఇప్పుడు ఐదారు రోజులవరకు చికిత్స తీసుకోవాల్సి వస్తుంది. ప్రస్తుతం వైరస్ జ్వరాలతో ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి ప్రభుత్వ ఆసుపత్రులకన్నా ప్రైవేట్ ఆసుత్రుల్లో ఈసంఖ్య ఎక్కువగా ఉంటుంది. రోజు వందల సంఖ్యలో దగ్గు, జ్వరం వంటి సమస్యలతో రోగులు వస్తున్నారని వైద్యులు పేర్కొన్నారు. టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు రోజురోజుకూ విజృంభిస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. చెస్టు ఆసుపత్రి ఓపి విభాగానికి వచ్చే రోగుల్లో 20శాతం వీరే ఉంటున్నారని చెబుతున్నారు. ఈసమస్య వారాలు, నెలల తరబడి తగ్గకపోతే అది అస్తమా, బ్రాంకైటిస్ వ్యాధులకు దారితీస్తుందని చెబుతున్నారు. పెద్దవారిలో ఆస్తమా,బ్రాంకైటిస్, పిల్లలో న్యూమోనియా వ్యాధులు వస్తాయని పేర్కొంటున్నారు. మొదటిదశలో అతితక్కువ స్థాయిలో ఉంటుందని రెండోదశకు వచ్చేసరికి ఆస్తమా లక్షణాలు చోటు చేసుకుంటాయని చెప్పారు. మూడు, నాలుగు దశల్లో వారానికి రెండు, మూడు సార్లు రాత్రి పూట దగ్గు, ఆయాసంతో బాధపడుతుంటారని తెలిపారు.

**వాహన చోదకులకే ఎక్కువ..** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 30నుంచి 35శాతం మంది వాహన చోదకులు ఈజబ్బు బారిన పడుతున్నట్లు వైద్యులు అంచనా వేస్తున్నారు. ఇందులో ఎక్కువగా 25న నుంచి 40ఏండ్ల వయస్సు వారే ఉంటున్నట్లు చెబుతన్నారు. పాదా చారుల్లో కూడా 20శాతం వరకు దగ్గు, ఆయాసం, గొంతు నొప్పులతో బాధపడుతున్నారని, గృహిణిలల్లోనూ 30శాతానికిపైగా వీటి బారిన పడుతు న్నారని పేర్కొన్నారు. సీజన్‌కు అనుగుణంగా వైరస్ మార్పులు చెందుతుండటంతో ఎక్కువ సమయంలో ఇంట్లో గడపటం, రోగ నిరోధకశక్తి స్థాయి తగ్గిపోవడం వల్ల చాలామంది వైరస్‌ల బారిన పడుతున్నారని విరి స్తున్నారు.నగరంలో నెలకొన్న వాతావరణ కాలుష్యం, బహిరంగ ధూమపానం వల్ల కూడా గొంతు సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని వైద్యులు అంటున్నారు. గాలిలో తేమ, వాతావరణ కాలుష్యం వల్ల గొంతులో మార్పులు చేసుకుంటున్నాయని చెబుతున్నారు. గొంతులో ఫంగస్ ఇన్‌ఫెక్షన్ వల్ల వాయిస్‌బాక్స్ దెబ్బతినడం, మాటలు గరగరగా రావడ, గొంతులో నొప్పి, వాపు వంటి ఇబ్బందులు ఉంటాయని వెల్లడిస్తున్నారు.

# బిఆర్‌ఎస్‌తో టచ్‌లోనే ఎమ్మెల్యే

**కాంగ్రెస్ తీర్థం తథ్యమనే ఉత్తుత్తి ప్రచారం**

**పార్టీ మార్పుపై పెదవి విప్పని మైనంపల్లి**

**మీడియా కథనాలను ఖండించని వైనం**

**తీర్థ యాత్రలో ఎమ్మెల్యే**



హైదరాబాద్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త: ముక్కు సూటి తనం దాపరికాలు లేని తత్వంతో రాష్ట్రంలో ఫైర్ బ్రాండ్‌గా సొంత పార్టీ అగ్రనేతపై చేసిన కామెంట్లుతో ఆయన నేడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చాంశనీయంగా మరారు. కొడుకు టిక్కెట్ విషయంలో రేగిన అగ్గి నేటికి రాజుకుంటూనే ఉంది. స్వపక్షానికి చెందిన కొంత మంది నేతలు ఆయనపై చేసిన కామెంట్లుతో మరింత గరంగా మారారు మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు. మంత్రి హరీశ్‌రావుపై తాను వ్యక్తిగతంగా మాత్రమే విమర్శలు చేశానని పార్టీ లైన్ దాటలేదని ఆయన స్పష్టం చేసినా బిఆర్‌ఎస్‌లో లుకలుకలు కొనసాగుతూనే ఉన్నాయి. మైనంపల్లి కాంగ్రెస్, బిజెపి పార్టీ పెద్దలుతో టచ్‌లో ఉన్నారనే ఊహాగానాలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీలో ఆయన చేరడం ఖాయమని మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. ఈ నెల 17వ తేదీన తుక్కుగూడాలో జరిగే బహిరంగ సభలో మైనంపల్లి కాంగ్రెస్‌లో చేరబోతున్నారన్నది నేడు హాట్ టాపిక్‌గా మారింది. మల్కాజిగిరి లేదా కుద్బుల్లాపూర్ నుంచి ఆయన మెదక్ నుంచి కుమారుడు డాక్టర్ రోహిత్ మైనంపల్లి పోటీ చేస్తారని అనేది సారాంశంగా ఉంది. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే ఇప్పటికి బిఆర్ఎస్ పార్టీ పెద్దలుతో టచ్‌లోనే ఉన్నారని తెలుస్తుంది. వివాదం నేపథ్యంలో ఆగ్రహావేశాలు చల్లారేంత వరకు శాంతియుతంగా ఉండాలని పార్టీ పెద్దలు సలహా ఇచ్చారనే వాదన కొనసాగుతోంది. మైపంపల్లిపై గతంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు చేసిన విమర్శలు గత వారం రోజులు నుంచి సైలంట్ ఆయ్యాయి. రాష్ట్రంలో పార్టీపై గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా వ్యతిరేకత ఉన్నదని సర్వేలు చెబుతున్నాయి. జాతీయ మీడియా సైతం హంగ్ వచ్చే పరిస్థితులు ఉన్నాయని స్పష్టం చేశాయి. ఇటువంటి పరిస్థితిలో మైనంపల్లి వంటి డైనమిక్ లీడర్‌ను బిఆర్ఎస్ వదులుకుంటుందా అన్నది కూడా మిలియన్ డాలర్ ప్రశ్న. మల్కాజిగిరి నియోజవర్గంలో ఆయన నేడు పవర్‌ఫుల్ లీడర్‌గా ఎదిగారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధిని మైనంపల్లి చేయడం జరిగింది. మాస్ క్లాస్ లీడర్‌గా ఆయన పేరు పొందారు. నిధులు రాబట్టడం కోసం ప్రభుత్వ పెద్దలుతో నేరుగా మాట్లాడడం అధికార యంత్రాంగాన్ని ఎలా వినియోగించుకోవాలో ఆయనకు తెలిసిన విధంగా ఎవరికి తెలియదన్నది ప్రజలు నుంచి నేరుగా వచ్చే కామెంట్. అన్ని వర్గాలు ప్రజలులో మంచి ఫాలోయింగ్‌ను సాధించారు. నియోజవకవర్గంలో పార్టీని ఇప్పటి వరకు ఒంటి చేతితో నడిపించారు. మైనంపల్లి దూకుడు కొన్ని సందర్భాలులోని దుందుడుకు చర్యలు కారణంగా పలువురు సీనియర్లు సైతం సైలెంట్ అయ్యారు.

**నిప్పు లేనిదే పొగరాదుగా..**

అధిష్టానంతో ఎమ్మెల్యే టచ్‌లోనే ఉన్నారని తెలుస్తుండగా మరో పక్క కాంగ్రెస్‌లో చేరబోతున్నారనేది అంతే బలంగా వినవ దుతోంది. నిప్పు లేనిదే పొగరాదు అన్నట్లు ప్రస్తుతం మైనంపల్లి వ్యవహారం ఉంది.

రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలులో ఎమ్మెల్యేకు స్నేహితులు ఉన్నారు. టిడిపి నుంచి బిఆర్‌ఎస్‌లోకి వచ్చిన ఆయన రాజకీయాలులోకి రాక ముందు కాంగ్రెస్‌తో ఉండేవారు. కాంగ్రెస్ పార్టీలో పలువురు సీనియర్ నేతలతో మైనంపల్లికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అధిష్టానం నుంచి స్పందన లేకుంటే కాంగ్రెస్ పార్టీలో ఆయనకు అవకాశాలు మెండుగా ఉన్నాయనే చెప్పాలి. పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పాత మిత్రుడు కాగా ఎఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మైనంపల్లి చిన్ననాటి స్నేహితుడు కావడం విశేషం. కాంగ్రెస్ పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలు, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కర్ణాటక డిప్యూటీ సీఎం డికె శివకుమార్‌తో ఎమ్మెల్యే చర్చించినట్లు వారి నుంచి సానుకూల స్పందన ఉందనే ప్రచారం ఉంది. మల్కాజిగిరి లేదా కద్బు ల్లాపూర్ నుంచి పోటీ చేసే అకాశాలు ఉన్నాయని తెలుస్తుంది. మైనంపల్లి పార్టీలోకి వస్తే కుమారుడు రోహిత్‌కు మెదక్ టిక్కెట్ ఖాయమని తెలుస్తోంది. మల్కాజిగిరి లేదా కుద్బుల్లాపూర్ నుంచి కాంగ్రెస్ నుంచి రంగంలో ఉంటే పార్టీ శ్రేణులు మొత్తం ఆయన వెంట నడిచే అవకాశాలు కనపడుతున్నాయి. మల్కాజిగిరిని పక్కన పెడితే కుద్బుల్లాపూర్ సర్కిల్‌కు చెందిన ఐదారు మంది బిఆర్ఎస్ కార్పొరేటర్లు మైనంపల్లి వెంట నడవడానికి సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏ పార్టీలో ఉన్నా నగరంతో పాటుగా పలు జిల్లాలులో ఆయనకు మంచి ఫాలోయింగ్ ఉంది.

## రూపుదిద్దుకుంటున్న 'ఖైరతాబాద్ మహాగణపతి'

**18నుంచి భక్తుల దర్శనమిచ్చేలా ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు**

హైదరాబాద్, సెప్టెంబరు 8,ప్రభాతవార్త: ఖైరతాబాద్ గణేశుడి విగ్రహ తయారీ పనులు జోరుగా సాగుతున్నాయి. ఈసారి 63అడుగులు ఎత్తులో శ్రీ దశమహా విద్యాగణపతిగా ఖైరతాబబాద్ గణేశుడు దర్శనం ఇవ్వబోతున్నాడు. గణపతికి ఎడమవైపు సరస్వతీదేవి, కుడివైపు వరాహ లక్ష్మీస్వామిలు కొలువుదీరి ఉంటారు. అలాగే గణపతి వెనుకవైపు తెల్లనిపుస్తకం, దానిపై సంస్కృత శ్లోకాలు కనిపించేలా విద్యాగణపతిని ముస్తాబు చేస్తున్నారు. సుమారు 150 మంది కళాకారులు నిరంతరం మహాగణపతికి మెరుగులు దిద్దుతున్నారు. ఈనెల 16లోపు విగ్రహ పనులు పూర్తవుతాయని, 18నుంచి భక్తులకు మహాగణపతి దర్శనం ఉంటుందని నిర్వాహకులు చెబుతున్నారు.

## సమగ్ర కళలకు మూలం రంగస్థల రంగం



పక్కింటి మొగుడు నాటికలో ఒక దృశ్యం

రవీంద్రభారతి, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో డా. అక్కినేని నాగేశ్వరరావు నాటక కళాపరిషత్ అధ్యక్షుడు సారిపల్లి కొండలరావు సారథ్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో మూడురోజుల 29వ ఉభయ తెలుగురాష్ట్రాల రాష్ట్రస్థాయి నాటిక పోటీలు-2023 యువకళావాహిని ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్న విషయం మా పాఠకులకు తెలిసిందే. ఈనాటి నాటిక ప్రదర్శనల్లో రంగస్థల కళాకారుల ఐక్యవేదిక వరంగల్ వారిచే వడ్డేపల్లి నర్సింగరావు రచన, కాజీపేట తిరుమలయ్య దర్శకత్వంలో కనువిప్పు, చైతన్యకళాభారతి కరీంనగర్‌చే మంచాల రమేష్ దర్శకత్వంలో ఖరీదైన జైళ్ళు, పందూ క్రియేషన్స్ కొప్పోలుచే జి.నాగేశ్వరరావు రచన, బాలినేని నాగేశ్వర రావు దర్శకత్వంలో పక్కింటి మొగుడు నాటికలు అద్భుతంగా ప్రద ర్శింపబడి చూపరులను ఆలోచింపజేశాయి. నాటికల ప్రదర్శనాం తరం జరిగిన సభా కార్యక్రమంలో అతిథులుగా డా. అక్కినేని నాగేశ్వరరావు నాటక కళాపరిషత్ అధ్యక్షుడు సారిపల్లి కొండలరావు, గుమ్మడి గోపాలకృష్ణ, ఎస్వీ రామారావు, గుదిబండి వెంకటరెడ్డి, లంక లక్ష్మీనారాయణ, ఎం.ఎ.హమీద్, భాగిశాస్త్రి పాల్గొని నటీనటులను ఘనంగా సత్కరించి సమస్త కళలకు మూలం రంగస్థలం అన్నారు.

## గవర్నర్ నుండి అవార్డు అందుకున్న డాక్టర్ వనిత



గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ నుండి అవార్డు అందుకుంటున్న డాక్టర్ వనిత

హైదరాబాద్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ నుండి డాక్టర్ వనిత అవార్డు అందుకున్నారు.శుక్రవారం రాజ్‌భవన్‌లో డాక్టర్ వనతి అవార్డును స్వీకరించారు. 'విద్యలో సామాజిక ఆర్థిక అసమానతలను రూపుమాపడంలో జాతీయ విద్యా విధానం-2020 పాత్ర' అనే అంశంపై ఇటీవల రాజ్‌భవన్‌లో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో డాక్టర్ వనిత ఈ అవార్డును గెలుపొందారు.

## ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు

**బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి**



తెలంగాణ శాసనసభ తొలి స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి

చిక్కడపల్లి, సెప్టెంబరు 8 ప్రభాతవార్త: తెలంగాణ జీవిత చలనశీలి మన కాళోజీ నారాయణరావు అని తెలంగాణ శాసనసభ తొలి స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. శుక్రవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో కళాసుబ్బారావు కళావేదికలో ప్రముఖ కవి, స్వాతంత్ర్య సమర యోధులు కాళోజీనారాయణ రావు జయంతి సభ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. కాళోజీ చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ స్వాతంత్ర్యసమరయోధుడిగా, ఉద్యమకారుడిగా తెలంగాణ ప్రజలకు సుపరిచితులన్నారు. నిజామ్ దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకు వ్యతిరేకంగా తన కలం ఎత్తాడన్నారు. తెలంగాణ తొలిపొద్దు కాళోజీ అని, అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి-అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ గేయ రచయిత, దర్శకుడు డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ, ప్రముఖ సంఘసేవకులు పిఎస్ఎన్.మూర్తి, శతాధిక నిర్మాత టి.రామసత్యనారాయణ, గానసభ పాలకమండలి సభ్యుడు బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిరేవుల వద్ద ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు మూసివేసిన అధికారులు

**సర్వీసు రోడ్డు పైనుంచి పారుతున్న గండిపేట వరద నీరు**



మంచిరేవుల వద్ద ఔటర్ సరీస్వన్ రోడ్డు పైనుంచి పారుతున్న మూసీనది వరద నీరు

నార్సింగి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : భారీ వర్షాల కారణంగా గండిపేట జలాశయం పూర్తి స్థాయిలో నిండిది. దీంతో జలమండలి అధికారులు గండిపేట చెరువు 6.గేట్లను 2.ఫీట్ల మేర ఎత్తి దిగువకు మూసీలోకి నీటిని వదిలి పెట్టారు. ఇటీవల మూసీని ఇరువైపులా పూడ్చి వేయడం వలన నీరంతా సాఫీగా ముందుకు వెళ్లడానికి దారి సరిగ్గా లేక వరద నీరంతా సర్వీసు రోడ్డు పైనుంచి పారుతోంది. తెలంగాణ పోలీసు అకాడమి నుంచి మంచిరేవుల, నార్సింగి, గచ్చిబౌలి, పటాన్ చెరువు ప్రాంతాలకు వెళ్లాలంటే చాలా మంది వాహన దారులు ఈ సర్వీసు రోడ్డును ఉపయోగిస్తుంటారు. ఈ సారి వరద నీరు రోడ్డు పైనుంచి పారడంతో అధికారులు ముందు జాగ్రత్తగా వాహనాలు ఇటు వైపు రాకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి వాహనా లను మళ్లిస్తున్నారు. గండిపేట జలాశయం వద్ద కేవలం 6.గేట్లను 2.ఫీట్ల మేర ఎత్తితేనే వచ్చే వరద నీటికి సర్వీసు రోడ్డు మూడు రోజులుగా బంద్ చేశారని, మొత్తం గేట్లు ఎత్తితే పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. నార్సింగి నుంచి మంచి రేవుల గ్రామానికి వెళ్లే బ్రిడ్జి పైనుంచి సైతం వరద నీరు పారుతుండడంతో దీన్ని కూడా అధికారులు మూసి వేశారు. రాకపోకలను పూర్తిగా నిలిపి వేయడంతో మంచిరేవుల గ్రామస్థులు ఔటర్ మరో సర్వీసు రోడ్డు పైనుంచి రాకపోకలు సాగిస్తున్నారు. ఇక్కడ వర్షాకాలంలో వరద నీరు వస్తే తమకు ఇబ్బందులు కలుగుతున్నాయని, కొత్త బ్రిడ్జిని నిర్మించాలని అనేకమార్లు అధికారులు, పాలకులను వేడుకున్నా ఫలితం లేకుండా పోయిందని మంచి రేవుల గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పర్యాటక రంగ అభివృద్ధికి మరింత కృషి

**మధ్యప్రదేశ్ టూరిజం బోర్డు డిప్యూటీ డైరెక్టర్ యువరాజ్ పడోలే**



హైదరాబాద్, సెప్టెంబరు 8,ప్రభాతవార్త: పర్యాటక రంగ అభివృద్ధికి అవసరమైన అన్నిచర్యలను తీసుకుంటున్నామని మధ్యప్రదేశ్ టూరిజం బోర్డు డిప్యూటీ డైరెక్టర్ యువరాజ్ పడోలే అన్నారు. ఈమేరకు శుక్రవారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పర్యాటక రంగం అభివృద్ధిలో భాగంగా అన్ని రాష్ట్రాల్లో రోడ్‌షోలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా హైదరాబాద్‌లో ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హార్ట్ ఆఫ్ ఇన్‌క్రెడి బుల్ ఇండియాగా పిలువబడే మధ్యప్రదేశ్‌లో 785 పులులతో టైగర్ స్టేట్ ఆఫ్ ఇండియాగా పేరొందిందన్నారు. చరిత్ర, సంస్కృతి, ప్రకృతి సౌందర్యం అద్భుతమైన సమ్మేళనాన్ని అక్కడ కలిగి ఉందన్నారు. ఉజ్జయినిలోని మహాకాల్ లోక్, ఓర్చాలో రాజారామ్ టెంపుల్, రాజారామ్ లోక్, దేవిలోక్ సల్కాన్పూర్‌లో అభివృద్ధి చేయబో తున్నట్లు తెలి పారు. భారతదే శంలోనే అత్యంత ఎత్తైన ఆది శంకరాచార్యుల విగ్రహాన్ని సెప్టెంబర్ 18న ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఓంకార్ సెహాఎాంలో ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే ఈఏడాది అక్టోబర్,నవంబర్‌ల లో రెండు కొత్త ఉత్సవాలను మధ్యప్రదేశ్ టూరి జం పరిచయం చేయబోతుందన్నారు. చందేరి ఫెస్టివల్ (చేనేత, సంస్కృతి, సాహసాల సమ్మేళ నం), అక్టోబర్ 23నుంచి ప్రారం భమవుతుం దన్నారు. అలాగే కునో ఫారెస్ట్ ఫెస్టివల్ (వన్య ప్రాసుల ఆవాసం)ను ప్రారంభించనున్నట్లు తెలి పారు.

## మితిమీరిన వేగంతో యువకుడి దుర్మరణం

**కొండాపూర్ ఫ్లైఓవర్ రెయిలింగ్‌ను ఢీకొట్టిన బైక్**



ప్రమాదంలో మృతిచెందిన విగ్నేష్ (ఫైల్‌ఫోటో)

గచ్చిబౌలి, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : స్నేహితుడి కొత్త బైక్‌తో బయటకు వచ్చిన ఓ యువకుడు మితిమీరిన వేగంతో అదుపుతప్పి ఫ్లైఓవర్ రెయిలింగ్‌ను ఢీకొట్టడంతో ఫ్లైఓవర్ మీద నుంచి కిందపడిన యువకుడు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా కె.సముద్రం మండలం కల్వాల గ్రామానికి చెందిన చీకటి విగ్నేష్(24) గతకొన్ని రోజుల క్రితం నగరానికి వలస వచ్చాడు. కొండాపూర్ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీలోని ఓ ఇంట్లో మరికొందరితో కలిసి నివాసం ఉంటూ డ్రైవింగ్ యాప్‌లో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం అర్ధరాత్రి బయటకు వెళ్లేందుకు తన గదిలో ఉండే స్నేహితులను ద్విచక్రవాహనం అడుగగా ఎవ్వరూ విగ్నేష్‌కు బైక్ ఇవ్వలేదు. విగ్నేష్‌తో పాటు అదే గదిలో ఉంటున్న మనీష్ గతకొన్ని రోజుల క్రితమే రాయల్ ఎన్‌ఫీల్డ్ హిమాలయ స్పోర్ట్స్ బైక్ కొనుగోలు చేయగా, రిజిస్ట్రేషన్ కాకపోవడంతో వాహనాన్ని బయటకు తీయడం లేదు. కాగా బయటకు వెళ్లేందుకు స్నేహితులందరిని బైక్ అడిగిన విగ్నేష్ ఎవ్వరు ఇవ్వకపోవడంతో అందరూ పడుకున్న తరువాత అర్ధరాత్రి సమయంలో మనీష్ కొత్త బైక్ తీసుకొని బయటకు వచ్చాడు. కొత్తవాహనం, అర్ధరాత్రి సమయం కావడంతో ట్రాఫిక్ రద్దీ లేకపోగా మితిమీరిన వేగంతో కొండాపూర్ ఫ్లైఓవర్ ఎక్కాడు. ఫ్లైఓవర్ మీద వేగంగా వచ్చిన వాహనం ఒక్కసారిగా అదుపుతప్పడంతో ఫ్లైఓవర్ రెయిలింగ్‌ను బైక్ ఢీకొట్టింది. దీంతో బైక్ ఫ్లైఓవర్ మీద పడిపోగా, విగ్నేష్ గాలిలో ఎగురుతూ బొటానికల్ గార్డెన్ చౌరస్తా వద్ద ఫ్లైఓవర్ పైనుంచి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన విగ్నేష్ అక్కడికక్కడే మ ృతిచెందాడు. సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## అషూర్ ఖానాలను సందర్శించిన ఎమ్మెల్యేలు



కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్,డాక్టర్.శైలేందర్ కె.బెల్‌దాలే

చార్మినార్,సెప్టెంబరు 8 ప్రభాతవార్త : షియా ముస్లిం యాత్రికుల సౌకర్యార్థం నగరంలో గెస్ట్‌హౌస్‌ను నిరి ్మంచాలని పాతబస్తీకి చెందిన బిజెపి ప్రతినిధులు డిమాండ్ చేశారు. మొహర్రం 40వ రోజు సంతాప దినాలను పురస్కరించుకుని దారుషిఫాలోని అజాఖానా జహేరా,సర్తుకా అలావా అషూర్‌ఖానాలను తెలంగాణ బిజెపి ఎన్నికల నిర్వాహణ కమిటి ఛైర్మన్ బిజెపి శాసన సభ్యులు ఈటల రాజేందర్,కర్ణాటక ఎమ్మెల్యే డాక్టర్.శైలేందర్ కె.బాల్‌దాలే సందర్శించారు. అజాఖానా జహేరాలో ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, డాక్టర్ శైలేందర్‌లు ఆలంకు పూలు, దట్టీలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షులు ఎస్.సురేందర్‌రెడ్డి,సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ,అంజుమన్ -ఇ-మాసుమిన్ అధ్యక్షులు మీర్ ముఖ్తర్ అలీ,మీర్ జాన్ అలీతో పాటు పలువురు పాల్గొన్నారు. కాగా పాతబస్తీలోని అలీజాకోట్ల నుంచి ప్రారంభమైన షియా ముస్లింల ర్యాలీ ఎత్తెబార్ చౌక్,మీరాలంమండి ప్రాంతాలు మీదుగా దారుషిఫాలోని అజాఖానా జహేరా వరకు కొనసాగింది.

## టిఎన్‌జిఓ విద్యాశాఖ ఆధ్వర్యంలో శ్రావణమాసం బోనాలు



గన్ ఫౌండ్రి, సెప్టెంబర్ 8ప్రభాతవార్త: ప్రతియేటా వ ా ది రి గ ా నే ఈయేడు కూడా తెలంగాణ నాన్ గజిటెడ్ విద్యాశాఖ ఆద్వర్యంలో శ్రావణ మాసం భోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుంచి పబ్లిక్‌గార్డెన్ వద్ద ఉన్న బంగారు మైసమ్మ ఆలయం వరకు మహిళ ఉద్యోగులు అమ్మవారికి బోనాలు,అమ్మవారికి తొట్టెల,పోతరాజు నృత్యాల మధ్య బ్యాండ్ మేళాల మధ్య ఆడుకుంటు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు,తొట్టెలను సమర్పించారు.బోనాల ఉత్సవాల్లో మాజీ శాసనమండలి చైర్మన్ ఎం.స్వామిగౌడ్,తెలంగాణ నాన్ గజిటెడ్ సెంట్రల్ సంఘం అద్యక్షులు ఎం.రాజేందర్,హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం. ముజీబ్ హుస్సేన్, జగ్‌దీష్,విద్యాశాఖ అధికారులు రోహిణి,విద్యాశాఖ అధికారులు సత్యనారాయణ,పూర్ణచందర్‌రావు,శ్రీనివాస్‌రెడ్డిశ్రీనివాసులు, సత్యనారాయణగౌడ్,ప్రసన్నరామ్మూర్తి పలువురు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, బాస్కర్,డేవిడ్‌లు పలువురిని శాలువ కప్పి సన్మానించారు.అన్నదానం చేశారు.

## అప్పుల బాధతో ఆటో డ్రైవర్ ఆత్మహత్య

మైలార్‌దేవ్‌పల్లి,సెప్టెంబరు 8 ప్రభాతవార్త : అప్పులు బాధలు భరించలేక ఓ ఆటో డ్రైవర్ అత్మహత్యకు పాల్పడిన సంఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. సులేమాన్‌నగర్‌కు చెందిన మహ్మద్ అబ్దుల్ నబీ కుమారుడైన తౌషిక్ (25) వృత్తి రీత్యా ఆటో డ్రైవర్.కాగా తౌఫిక్ సులేమాన్‌నగర్‌కు చెందిన తనస్నేహితుడైన వహీద్ పాషా వద్ద 65 వేల రూపాయలను అప్పుగా తీసుకున్నాడు.తీసుకున్న అప్పును చెల్లించాలని వహీద్ పాషాతో పాటు అతని స్నేహితుడైన షేక్ షకీల్‌లు కలిసి వేధిస్తున్నారు.వారి వేధింపులు భరించలేక ఆటో డ్రైవర్ తౌషిక్ నిన్న సాయంత్రం ఇంట్లో ఉరేసుకుని ఆత్యహత్యకు పాల్పడ్డాడు.సమాచారం అందుకున్న పోలీసులు తౌఫీక్ మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.తౌఫీక్ తండ్రి మహ్మద్ అబ్దుల్ నబీ ఫిర్యాదు మేరకు అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఓటరు లిస్టులో పేర్లు పరిశీలించుకోవాలి



ఇంటింటికి వెళ్లి ఓటరులిస్ట్ పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నేతలు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త: ఓటర్లు ఓటర్ లిస్ట్‌లో పేర్లు ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని బీఆర్ఎస్ పద్మారావునగర్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ తెలిపారు. బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లోని ఇంటింటికి వెళ్ళి ఓటరు జాబితాను పరిశీలించుకోవాలని సూచించారు. జాబితాను వారికందించి వివరాలు తెలుసుకున్నారు. ఓటరు లిస్ట్‌లో పేర్లులేని వారు వెంటనే నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇందుకు వారికి సహకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాతూ ఓటుహక్కును కలిగి ఉండడం ప్రతీ పౌరుడి కర్తవ్యమని అన్నారు. ఇప్పుడు పరిశీలించుకోకపోతే తరువాత ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కోల్పోవాల్సి వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎల్. వెంకటేషన్ రాజు, ముక్క మొక్కల నర్సింగ్‌రావు, వెంకటరమణ, బాబు, లావణ్య, మధు, దుర్గా, అమృతం, లక్ష్మీ, సరిత పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌డిపి అధికారులతో ఎమ్మెల్యే సమావేశం



అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త: ఎన్ఎన్‌డిపి అధికారులతో శుక్రవారం ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించారు. అధికారులతో ఎమ్మెల్యే అంబర్‌పేట నియోజకవర్గంలో జరుగుతున్న నాలా పనులపై సమీక్షా చేయడం జరిగింది. హుస్సేన్‌సాగర్ సర్ప్లు నాలా ప్రాజెక్టుకు వచ్చే 33 కోట్ల 15 లక్షల నిధులపై చర్చించడం జరిగింది.

## ప్రజావసరాలను తీరుస్తున్నాం

**కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి**



పాదయాత్రలో కార్పొరేటర్

అల్వాల్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త: ప్రజావసరాలకు అనుగుణంగా అభివృద్ధిని కొనసాగిస్తున్నామని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని బచ్‌పన్ పాఠశాల లైన్‌లో కార్పొరేటర్ పాదయాత్ర చేశారు. రోడ్లు, డ్రైనేజీ సమస్యలుతో పాటుగా పారిశుధ్య నిర్వహణను మెరుగు పరచాలని స్థానికులు కార్పొరేటర్‌ను కోరారు. సమస్యలు అన్నింటిని త్వరలోనే పరిష్కరిస్తామని ఇందుకు ప్రజలు సహకరించాలని శాంతి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇ లక్ష్మీ, వర్క్ ఇన్‌స్పెక్టర్ రామారావు, చందు, శేఖర్ పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బిజెపి అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న పరశరామ్



అడ్డగుట్ట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కంటోన్మెంట్ ఎస్సీ రిజర్వుడ్ బిజెపి అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ.పరశరామ్ గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పరశరామ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి దేశంలో చేపడుతున్న సంక్షేమ పథకాలు కంటోన్మెంట్ ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి తాను ఎంతో కృషి చేశానన్నారు. వచ్చే ఎన్నికల్లో తమకు టికెట్ ఇస్తే బారీ మెజార్టీతో విజయం సాధిస్తానని దీమా వ్యక్తం చేశారు.

## ఇద్దరు ఉపాధ్యాయులు, సిబ్బందికి వేతనం చెల్లింపు




వేతనాన్ని అందజేస్తున్న శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కెపిహెచ్‌బి కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో బోధన చేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులకు, ఓ సిబ్బందికి వేతనాన్ని చెల్లించారు. కూకట్‌పల్లి నియోజకవర్గం కెపిహెచ్‌బి కాలనీలోని భువన విజయం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మీనా రాజకుమారి గతంలో ఇద్దరు ఉపాధ్యాయులకు, పాఠశాలలోని తరగతి గదులు, టాయిలెట్స్ శుభ్రం చేసే వ్యక్తికి వేతనాన్ని ఇవ్వమని శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా.సత్యంశ్రీరంగంని కోరారు. శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు నెల వేతనాన్ని కూడా శ్రీరంగం ఫౌండేషన్ సభ్యుల చేతుల మీదుగా పాఠశాలలో శుక్రవారం అందించారు.

## కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత

కంటోన్మెంట్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త: రాష్ట్రంలో సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేని విధంగా అమలౌతున్నాయని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను శుక్రవారం మారేడ్‌పల్లిలోని మంత్రి నివాసంలో కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత, బేవరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్‌లతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేదింటి ఆడపడుచు పెళ్లికి రూ. 1 లక్ష 116 అర్థిక సహాయాన్ని అందిసస్తున్న ఏకైకరాష్ట్రం తెలంగాణ అన్నారు. సిఎం కేసిఆర్ నాయకత్వంలో పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అనేక కార్యక్రమాలు అమలౌతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి తహశీల్దార్ అశోక్, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు నళిని కిరణ్, అనితా ప్రభాకర్, లోకనాథం, పి.శ్యామ్‌కుమార్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు నరిసింహా ముదిరాజ్, బిఆర్ఎస్‌నేతలు సదానంద్ గౌడ్, పనస సంతోష్, బోయిన్‌పల్లి మారెక్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ బిజెపి టికెట్ కోసం శారద మల్లేష్ దరఖాస్తు



తార్నాక, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : సికింద్రాబాద్ శాంతినగర్‌కు చెందిన శారధా మల్లేష్ సికింద్రాబాద్ నియోజకవర్గం భాజపా టికెట్ కోసం ఆ పార్టీ నాయకత్వానికి ధర ఖాస్తు చేసుకున్నారు. బిజేపీ మహంకాళి జిల్లా బిజేపీ అది కారం ప్రతినిధిగా కొనసాగు తున్న శారధా మల్లేష్ నగరం లోని ఆ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో అందజేశారు. నియోజక వర్గం వాస్తవ్యురాలినని తనకు టికెక్ కెటాయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు చేసిన సేవలను , పార్టీకి చేసిన సేవలను గర్తించుకొని తనకు టికెట్ ఇవ్వాలని కోరారు. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో తాను అతితక్కువ మెజార్టీతో ఓడిపోవడం జరిగిందన్నారు. కరోనా సమయంలో ప్రజలకు సేవందించానని, దత్తాత్రేయ హాయాంలో వివిద అభివృద్ధి పనులు చేయడం జరిగందిన్నారు. అదేవిదంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ద్వార చేపించిన అభివృద్ధి పనులకు గుర్తింపుగా నాకు అవకాశం ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కోనట్లు చెప్పారు. బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌ను సామాన్యురాలినైనా తాను ఓడించ గలననే ఆత్మవిస్వాసం తనకు ఉందన్నారు.

## అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న బిజెపి



సీనియర్ బిజెపి నాయకులు రమేష్ యాదవ్ ధరఖాస్తును అందజేస్తున్న దృశ్యం

చార్మినార్,సెప్టెంబరు 8 ప్రభాతవార్త : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నదని భాగ్యనగర్ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు బత్తుల రమేష్ యాదవ్ అన్నారు.పాతబస్తీ గౌలిపుర డివిజన్‌కు చెందిన బిజెపి నాయకులు రమేష్ యాదవ్ యాకుత్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి టిక్కెట్‌ను తనకు కేటాయించాలని కోరుతూ శుక్రవారం రాష్ట్ర బిజెపి కార్యాలయంలో మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చంద్రజీ,బిజెపి నాయకులు దాసరి మల్లేశంలకు తన ధరఖాస్తును అందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పాతబస్తీలో గత ముప్పై నాలుగు సంవత్సరాలు నుంచి బిజెపి పార్టీ కోసం పని చేస్తున్నానని,తనకు అవకాశం కల్పించాలని తెలిపారు.బిజెపి నాయకులు నర్సింగ్,మహేష్‌తో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఐదు ద్విచక్ర వాహనాలు దగ్ధం

చార్మినార్,సెప్టెంబరు 8 ప్రభాతవార్త : షార్ట్ సర్క్యూట్ కారణంగా ఐదు ద్విచక్ర వాహనాలు కాలి పోయిన సంఘటన శుక్రవారం పాతబస్తీ హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరెడ్డి కథనం ప్రకారం.. ఘాన్సీబజార్‌లోని సుందర్‌లాల్ అండ్ రతన్‌లాల్ ఇంటి గ్రౌండ్ ఆవరణలో వాహనాల కోసం పార్కింగ్ ఉంది. పార్కింగ్‌లో ఐదు ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసి ఉన్నాయి.కాగా శుక్రవారం తెల్లవారు జామున నాలుగు గంటల సమయంలో అగ్ని ప్రమాదం జరగటంతో ఐదు ద్విచక్ర కాలిపోయాయి.షార్క్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం జరిగి ఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు.ఈ కేసును హుస్సేనీఆలం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఫ్యాన్సీ నంబర్‌ల ఆదాయం రూ,36 లక్షల 45వేలు

పేట్‌బషీరాబాద్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : మేడ్చల్ రవాణాశాఖ ఆదాయం ఫ్యాన్సీ నంబర్‌లపై టాప్‌గేర్‌లో దూసుకెళ్ళింది. శుక్రవారం విడుదలైన ఫ్యాన్సీ నంబర్‌లపై ఒక్కరోజే రూ,36లక్షల45వేల ఆదాయం ప్రభుత్వానికి వచ్చింది. దీనిలో అత్యధికంగా 9999 అనే నంబర్‌కు రూ,9,99,999 రూపాయలు పలికింది. వెంకటప్రణీత్ డెవ లపర్స్ నుండి 9999నంబర్‌ను దక్కించు కున్నారు. మిగతా ఆయా ఫ్యాన్సీ నంబర్ల నుండి రూ,26లక్షల 45వేల ఆదాయం సమకూరినట్లు మేడ్చల్ జిల్లా రవాణాశాఖ అధికారి కిషన్ తెలిపారు.

## దివ్యాంగులు స్వయం ఉపాధి అకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

అల్వాల్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త: దివ్యాంగులు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా అర్థికాభివృద్ధిని సాధించవచ్చని అల్వాల్ సర్కిల్ డిసి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. దివ్యాంగుల స్వయం ఉపాధి వ్యవస్థాపక అభివృద్ధి(ఐడియా) కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఓల్డ్అల్వాల్‌లోని ఓ ప్రైవేటు హోటల్‌లో జరిగిన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా డిసి హాజరయ్యారు. దివ్యాంగులు వ్యాపారంలో ప్రావీణ్యత సాధించడానికి ఐడియా సంస్థ వారు ఇచ్చే శిక్షణలో పాలు పంచుకోవాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు. జిహెచ్ఎంసి పరంగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలలో సంస్థ చైర్మన్ వినీత్‌తో పాటుగా మూర్తి, చంద్రమౌళి, రాహుల్‌రావు, కాశీనాథ్, కృష్ణనాయక్, ప్రకాష్, వినయ్ పాల్గొన్నారు.

## బేగంపేట వరద ముంపు బాధితులకు 5లక్షల రూపాయల నష్ట పరిహారం అందించాలి

**తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డా.కోట నీలిమా**

బేగంపేట సెప్టెంబరు 8,ప్రభాతవార్త : ఇటీవల నగరంలో కురిసిన భారీ వర్షాలకు సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని బేగంపేట డివిజన్ బ్రాహ్మణవాడీ,రాంగోపాల్‌పేట డివిజన్,మోండా డివిజన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఇండ్లలోకి మురుగు,వరద నీరు చేరిందని,దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని,తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ డిమాండ్ చేసారు.సనత్‌నగర్ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి తలసాని ఈ విషయంలో మౌనం వహించడాన్ని ఆమె తప్పుపట్టారు.శుక్రవారం విదేశాల నుంచి నగరానికి వచ్చిన మంత్రి కేటీఆర్ ను కల్సిన మంత్రి ముంపుకు గురైన ప్రాంతాల ప్రజల గురించి ప్రస్తావించకపోవడం,వారిని పట్టించుకోకపోవడాన్ని ఆక్షేపించారు.బ్రాహ్మణవాడీ ప్రాంతంలో సుమారు 200పైగా ఇళ్లు ముంపుకు గురయ్యాయని, వారికి వెంటనే ప్రభుత్వం 5లక్షల రూపాయల నష్ట పరిహారం కింద అందజేసి ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేసారు. మంత్రి ప్రజల సమస్యలపై స్పందించకపోవడం ఏంటని ఆమె ప్రశ్నించారు.

## రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

సైదాబాద్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త: ట్రాఫిక్ నిబంధనల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఎసిపి జి.శంకర్ రాజు అన్నారు. చంచల్‌గూడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన రోడ్డు భద్రత ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పవర్‌పాయిట్ ప్రజెంటేషన్ ద్వారా స్టాప్‌లైన్, ట్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, సెల్ పోన్ డ్రైవింగ్, అతివేగం, రోడ్లపై ట్రాఫిక్ నియంత్రణల గురించి వివరించారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధల గురించి పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటప్ప, టిటిఐ హెచ్‌సి శ్రీధర్, కృష్ణ, ప్రసాద్, చిరంజీవి, ఎన్ఎస్ఎస్ విభాగాలు, కళాశాల సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ, వైస్ ప్రిన్సిపాల్ రవి తదితరులు పాల్గొన్నారు.

## సగర భగీరథ ఆత్మగౌరవ భవన నిర్మాణ భూమిపూజ గోడపత్రిక ఆవిష్కరణ

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : కోకాపేట వద్ద ఈనెల 11వ తేదీన సగర భగీరథ ఆత్మ గౌరవ భవన నిర్మాణ పూజా కార్యక్రమాలకు సంబంధించిన గోడపత్రికలను శుక్రవారం వెంటకేశ్వరనగర్ సగర సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. సగర సంఘం అధ్యక్షులు ఆర్.కె దయాసాగర్ ఆధ్వర్యంలో జరిగిన ఆవిష్కరణ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సాగర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## కన్నుల పండువగా సాగిన శ్రీకృష్టామి వేడుకలు

**అలరించిన చిన్నారుల నృత్యాలు, పెద్దల భజనలు**



వేణుగోపాల స్వామి ఆలయం వద్ద శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో మెప్పించిన వారిని సన్మానిస్తున్న దృశ్యం

నార్సింగి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : గండిపేట మండలంలోని మంచిరేవుల గ్రామంలో ఉన్న మహిమాన్విత వేణుగోపాల స్వామి ఆలయంలో "శ్రీకృష్ణాష్టమి" వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. వేద పండితుల మంత్రోచ్చరణలు, మంగళ వాయిద్యాల మధ్య 108.కలశాలతో వేణుగోపాల స్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. వయోజనులంతా తబలా, తాళం, వీణలను పెట్టుకొని లయబద్ధంగా, రాగ యుక్తంగా శ్రీకృష్ణుడి లీలామృతంను భజన పాటల్లో ఆలపించారు. వీరికి భక్తజనులు సైతం గొంతు కలిపి భజన పాటలు పాడడంతో ఆలయ ప్రాంగాణమంతా భక్తిరసామృతంలో మునిగి తేలింది. అనంతరం చిన్నారులు చేసిన శ్రీకృష్ణుడి జీవితంలోని ప్రధాన ఘట్టాల నృత్యాలు, భరతనాట్యం భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అచ్చం బృందావనంలోని చిన్ని కృష్ణుడు, గోపికల వలే చిన్నారులు వేషధారణలు ధరించి చేసిన నృత్య, నాటికలు భక్తులను మైమరిపించాయి. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగి మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్ల వెంకటేష్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మేకల వెంకటేష్ యాదవ్,కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి, బండ్లగూడ జాగీర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, సీనియర్ నాయకులు గోపాల గణేష్, కృష్ణభగువాన్‌రెడ్డి, దొబ్బ లక్ష్మణ్, పొన్న రమేష్, దొబ్బ భాస్కర్, శ్రీనివాస్, శివరాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తా

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



డివిజన్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పోరేటర్ జూపల్లి

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరిస్తానని కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో చేపట్టిన పాదయాత్రలో భాగంగా ఎమ్మెల్యే మాధరవం కృష్ణారావు కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ఏ.వీ.బిపురం కాలనీ, మైత్రినగర్ కాలనీ, విజ్ఞాన్పురి కాలనీలలో స్థానిక కార్పోరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి ప్రజా సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ప్రజలు కృష్ణారావుకు హారతులు పట్టి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూకట్‌పల్లి డివిజన్‌లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. ప్రజలు అభివృద్ధివైపు చూడాలని మాయమాటలు చెప్పే నేతల పట్ల ఆకర్షితులు కావద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు స్థానిక నాయకులు టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మజీ మున్సిపల్ చైర్మన్ సిహెచ్ హానుమంతరావు ఆశీర్వాదం తీసుకుంటున్న వడ్డేపల్లి

## కూకట్‌పల్లి నియోజకవర్గం బిజెపి టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు తనకు అవకాశం ఇవ్వాలని కోరుతూ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం వడ్డేపల్లి రాజేశ్వరరావు దరఖాస్తు చేసుకున్నారు. అంతకుముందు కూకట్‌పల్లిలో బిజెపి మాజీ మున్సిపల్ చైర్మన్, బిజెపి సీనియర్ నాయకులు సిహెచ్ హనుమంతరావు ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు బీజెవైఎం కార్యకర్తలతో కలిసి తరలి వెళ్ళి దరఖాస్తు చేసుకున్నారు.

## రోడ్డు నిర్మాణం పనులు త్వరలో ప్రారంభం

**కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్**



పనులను పరిశీలిస్తున్న కార్పోరేటర్ శాంతిసాయిజన్ శేఖర్

నాచారం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : నాచారం న్యూ అంబేద్కర్ నగర్‌లో మిగిలిన సీసీ రోడ్డు నిర్మాణం పనులు త్వరలో ప్రారంబిస్తామని కార్పోరేటర్ శాంతిసాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణం పనులకు ముందు మిగిలి ఉన్న డ్రైనేజీ నిర్మాణం పనులను శుక్రవారం కార్పోరేటర్ అసిస్టెంట్ ఇంజనీర్ లింగారావుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని అన్ని ప్రాంతాలను అంచెలంచెలుగా అభివృద్ధి చేసేం దుకు ప్రణాళికతో ముందుకెళ్లుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కురపాక అంజి, షర్ఫుద్దీన్, హరి ప్రసాద్, మధు, రవి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులుగా బొమ్మిడాల లక్ష్మన్



కుత్బుల్లాపూర్‌కు చెందిన బొమ్మిడాల లక్ష్మన్ బిజెపి రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులుగా నియామకపత్రం అందుకుంటున్న దృశం

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ డివిజన్‌కు చెందిన భారతీయ జనతాపార్టీ నాయకుడికి పెద్దనజరానా లభించింది. భారతీయ జనతాపార్టీకి చెందిన నాయకుడి సేవలు గుర్తించిన పార్టీ అధిష్టానం రాష్ట్ర కార్యవర్గంలోని ఒబిసి సభ్యుడిగా నియమిస్తూ ఉత్తర్వులను అందజేసింది. ఈమేరకు తెలంగాణ రాష్ట్ర పార్టీ మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్.ఎస్.మల్లారెడ్డి చేతుల మీదుగా బొమ్మిడాల లక్షన్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా బొమ్మిడాల లక్ష్మన్ మాట్లాడుతూ పార్టీ తనపై పెట్టిన బాధ్యతను మరింత సమర్థంగా నెరవేర్చి పార్టీ అభ్యున్నతికి కృషిచేస్తానని అన్నారు.

## నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి: కార్పొరేటర్ శ్వేత

సైదాబాద్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త: ఐఎస్ సదన్ డివిజన్ లక్ష్మీనగర్‌లోని సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం భవనం పనులకు కారొప్రేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిర్మాణంలో నాణ్యతను పాటించాలని సూచించారు.

## స్థానిక సంస్థల మాజీ ప్రతినిధులకు గౌరవ వేతనం చెల్లించాలి

**తెలంగాణ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ, కౌన్సిలర్స్ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షులు మేడి శంకర్**

ధర్నాచౌక్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త: స్థానిక సంస్థల మాజీ ప్రతినిధులకు గౌరవవేతనం చెల్లించాలని తెలంగాణ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ, కౌన్సిలర్స్ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షులు మేడి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఇందిరాపార్కు వద్ద ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాజీ ప్రజా ప్రతినిధులైన సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జెడ్‌పీటీసీలు, కౌన్సిలర్స్ అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరందరికి హెల్త్ కార్డులు జారీ చేసి, మూడు లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స అందచేయాలని, వీరిని ప్రభుత్వ కార్యక్రమాలలో భాగస్వాములు చేయాలని కోరారు. హైదరాబాద్‌లో తమ కార్యాలయం కోసం ప్రభుత్వ భూమితో భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని, డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పథకంలో అవకాశం ఇవ్వాలని, బ్యాంకులతో సంబంధం లేకుండా ఐదు లక్షల వరకు రుణ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై అక్టోబర్ 1, 2 తేదీలలో ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో పెద్ద ఎత్తున నిరాహార దీక్షలు చేపడుతున్నామని తెలిపారు. ఈ దీక్షకు మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ, కౌన్సిలర్‌లు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సంతోషిమాతను దర్శించుకున్న మంత్రి తలసాని



బేగంపేట సెప్టెంబరు 8,ప్రభాతవార్త : శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా రాంగోపాల్‌పేట డివిజన్ జీరాలో ఉన్న శ్రీసంతోషిమాత అమ్మ వారిని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం దర్శించుకున్నారు. ముందుగా మంత్రికి ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంత్రిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు.ఆ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్‌రాజు,ఆలయ అధ్యక్షులు మనోజ్ కుమార్,సభ్యులు ప్రేమ్ కుమార్,కృష్ణం రాజు,కుమార్‌యాదవ్,అరుణాగౌడ్,అనుపమ, అంజన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదును గడువులోగా సద్వినియోగం చేసుకోవాలి

**జూబ్లీహిల్స్ డిప్యూటీ కమిషనర్ వి.ప్రశాంతి**

ఫిల్మ్‌నగర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : నూతన ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎలక్ట్రోరల్ రిటర్నింగ్ ఆఫీసర్, జూబ్లీహిల్స్ డిప్యూటీ కమీషనర్ వి.ప్రశాంతి విజ్ఞప్తి చేశారు. ఓటర్ నమోదు చాలా సులవైన ప్రక్రియ అని, ఈ నెల 19తో ఓటరు నమోదు ముగియనున్నదని, గడువులోగా యువత దరఖాస్తు చేసుకోవాలని, మొబైల్‌లో ఓటర్ హెల్ప్ లైన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, సరియైన ధ్రువపత్రాలతో, సరియైన వివరాలతో అప్లోడ్ చేసుకోవాలని ఆమె సూచించారు. అన్ని అర్హతలు ఉండి సకాలంలో దరఖాస్తు చేసుకోలేకపోతే ఓటు హక్కును కోల్పోయే అవకాశముందన్న విషయాన్ని గుర్తించాలని అన్నారు. ఓటరు నమోదులో సందేహాలుంటే బూత్ స్థాయిలో జిహెచ్ఎంసి సిబ్బందితో ఎన్నికల హెల్ప్‌లైన్‌ల సెంటర్‌లలో సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని ప్రశాంతి అన్నారు. ఓటర్‌గా దరఖాస్తు చేసుకున్న వారందరూ ఓటర్ హెల్ప్‌లైన్ యాప్‌లో స్వయంగా కూడా తెలుసుకోవచ్చునని తెలిపారు. గడువులోగా దరఖాస్తు చేసుకున్న ఓటర్‌లకు ఒక ప్రయోజనమున్నదని వివరాలన్ని ఎన్నికల అధికారి మెయిన్‌లిస్ట్‌లోనే ప్రచురిస్తామని, తద్వారా ఓటింగ్ సమయంలో ఓటర్లకు సులువవుతుందని వి.ప్రశాంతి వెల్లడించారు.

## శ్రీ క్రిష్ణ జన్మాష్టమి వేడుకలకు ఏర్పాట్లు సిద్ధం : సంతోష్ యాదవ్

అడ్డగుట్ట,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త: శ్రీ క్రిష్ణ జన్మాష్టమిని పురసక్కరించుకొని ఈ నెల 9వ తేదీన శ్రీ క్రిష్ణ రథయాత్ర ఊరేగింపు బారీ ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు కంటోన్మెంట్ నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షుడు, సుబ్రమణ్య స్వామి దేవాలయంచైర్మన్ సి.సంతోష్ యాదవ్ తెలిపారు. మారేడ్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సంతోష్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి మారేడ్‌పల్లిలో శ్రీ క్రిష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని రథయాత్ర ఊరేగింపును నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 9న నిర్వహించే రథయాత్ర వేడుకలకు రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని ఆయన తెలిపారు.

## ఎన్నికల హామీ ఒక్కటి నిలబెట్టుకొని కేసీఆర్: అందేల

ఎల్.బి.నగర్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా గత తొమ్మిది సంవత్సరాలు కాలంగా నెరవేర్చలేదని మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందేల శ్రీరాములుయాదవ్ ఆరంభించారు. ఆర్కేపురం డివిజన్ సౌభాగ్యపురంకాలనీలో శుక్రవారం స్థానిక బీజేపీ కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి, ఆధ్వర్యంలో గడప గడపకు బీజేపీ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించి ప్రధాని మోడీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, దేశసంక్షేమాన్ని వివరిస్తూ మోడీ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. పాదయాత్రలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధీరజ్‌రెడ్డి, పిట్ట ఉపేందర్‌రెడ్డి, ముంత రాములు, సిద్దూముదిరాజ్, వెంకటరెడ్డి, సుదర్శన్, శ్రీనివాస్, కరుణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బిజెపి నాయకులు డి.ఆనంద్‌గుప్త బహాదూర్‌పుర నియోజకవర్గం బిజెపి టిక్కెట్‌ను కేటాయించాలని రాష్ట్ర బిజెపి కార్యాలయంలో ధరఖాస్తు అందజేస్తున్న దృశ్యం

# భారత్ జోడో యాత్రకు సంఘీబావ ర్యాలీ

**నర్సాపూర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోజక వర్గంలో భారత్ జోడో యాత్ర ప్రారంభించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా గురువారం కాంగ్రెస్‌నాయకులు సంఘీభావ ర్యాలీని నిర్వహించారు. ర్యాలీని టిపిసిసి ఉపాధ్యక్షుడు గాలి అనిల్‌కుమార్, నాయకులు ఆంజనేయులుగౌడ్, సోమన్నగారి రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. ర్యాలీ నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి చిల్డ్రన్ పార్కులోని అంబేద్కర్ విగ్రహం వరకు సాగింది. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవినీతిపై సమర శంఖం పూరిస్తూ కన్యాకుమారి నుంచి కాశ్మీర్‌వరకు 4 వేల 81 కిలో మీటర్ల మేర భారత్ జోడోయాత్ర కొనసాగిందని తెలిపారు. ఈ యాత్రతో ప్రజలను కుల మతాలకు అతీతంగా ఒక తాటి పైకి తెచ్చిన మహానేత, భావి ప్రధాని రాహుల్‌గాంధీ అని అన్నారు. రానున్న రోజుల్లో భారత్ జోడోయాత్రను స్ఫూర్తిగా తీసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతిపై ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.

ఈకార్యక్రమంలో ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్, మాజీ జడ్‌పిటీసీ శ్రీనివాస్ గుప్త, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేషం, పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, బ్లాక్ అధ్యక్షుడు రిజ్వాన్, నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రసి డెంట్ ఉదయ్ కుమార్, పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ రశీద్, మైనార్టీసెల్ అధ్యక్షుడు అజ్మత్, నాయకులు సంగసాని నర్సింగరావు, లింగం, నర్సాపూర్ ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు అశోక్‌గౌడ్, మాల మహానాడు జిల్లా యువజన అధ్యక్షులు దాడిగె నరేశ్ ,మన్నె వెంకటేశ్, లతో పాటు యూత్ ఆకంగ్రెస్ నాయకులు, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు, కిసాన్‌సెల్, మైనార్టీ సెల్, బిసి సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ ఎల్ నాయకులు గ్రామ శాఖల అధ్యక్షులు, నాయకులు, కార్యక్తలు తదితరులు పాల్గొన్నారు.



సంఘీబావ ర్యాలీ లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు తదితరులు



భూంపల్లి తహసీల్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న దృశ్యం

## అంగన్‌వాడీ టీచర్ల, హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలి

**దబ్బాక(అక్బర్‌పేట-భూంపల్లి), సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** అంగన్‌వాడీ టీచర్ల, హెల్పర్ల సమస్యలను పరిష్కరించాలని భూంపల్లి తహసీల్దార్ మధుసూదన్‌కి శుక్రవారం సిఐటియు కన్వీనర్ లింగంపల్లి ఎల్లం ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు సమ్మె నోటీసులు అందించారు. ఈ సందర్భంగా ఎల్లం మాట్లాడుతూ ఈ నెల 11 నుండి అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లతో కలిసి సమ్మె నిర్వహిస్తామని నోటీసులు అందించడం జరిగిందన్నారు. అంగన్‌వాడీ టీచర్ల, హెల్పర్ల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, సరైన వేతం అందించేవరకు సమ్మెను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భూలక్ష్మి, అనసుయా, భాగ్యలక్ష్మి, సంపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చాటిన శ్రీవాణి టెక్నో స్కూల్ విద్యార్థులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**



విద్యార్థులకు మెమొంటోలను అందిస్తున్న దృశ్యం

76వ వార్షికోత్సవ సందర్భంగా ఎల్ఐసి ఆఫీస్ సిద్దిపేటలో నిర్వహించిన పోటీల్లో శ్రీవాణి టెక్నో స్కూల్ భారతినగర్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లాకు చెందిన అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాసరన పోటీల్లో మొదటి బహుమతి జి.హిమ వర్ధన్(8వ తరగతి), జి.లాస్య(7వతరగతి) చిత్రలేఖనం(మొదటి బహుమతి), టి.శ్రీమయి చిత్రలేఖనంలో(5వ తరగతి)3వ బహుమతి గెలుచు కున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సి.హెచ్.సత్యం మాట్లాడుతూ బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటుగా అన్ని రకాల పోటీ పరిక్షల్లో ముందుడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృపాకర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనంపల్లి వెంటే ఉంటా : మాజీ ఎంపిపి

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వెంటే ఉంటానని మాజీఎంపీపీ తాళ్ల పాండరి గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ... టీడీపీ, కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు క్రియాశీల వ్యక్తిగా వ్యవహరించినప్పటికీ తనకు బిఆర్ఎస్‌లో ఎలాంటి గుర్తుంపు ఇవ్వలేదన్నారు. కష్టపడి పనిచేసే వాళ్లకు బిఆర్ఎస్ పార్టీలో గుర్తింపు లేకపోవడం బాధాకరమన్నారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి వల్లే బిఆర్ఎస్ పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయిందని ఆరోపించారు. మైనంపల్లి హనుమంతరావ్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలను చేపట్టి, ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారు. మైనంపల్లి హనుమంతరావ్ బిఆర్ఎస్ పార్టీని విడితే బిఆర్ఎస్ పార్టీలోని కీలక నేతలు, ఎమ్మెల్యేలు బిఆర్ఎస్‌ని విడనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ మరోసారి జిల్లాలో సర్వే చేపట్టి ఎమ్మెల్యే అభ్యర్థిని మార్చాలని, లేని పక్షంలో జిల్లాలో వర్గపోరు తప్పదని అన్నారు.

## విద్యతోనే బంగారు భవిష్యత్తు : అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనిధి

**ములుగు, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త):** సమాజంలో అందరూ ఉన్నత చదువులు చదివి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని ములుగు ఫారెస్ట్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనిధి పేర్కొన్నారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా ములుగు మండలకేంద్రంలోని అటవీ కళాశాల, పరిశోధన సంస్థ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం అచ్చాయిపల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు విద్యార్థులకు విద్య, పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు. విద్యతోపాటు ఆరోగ్యంగా ఉండడం కోసం పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.ఎస్.శ్రీనిధి మాట్లాడుతూ మానవ వికాసంలో విద్య ప్రాముఖ్యత వెల కట్టలేనిదన్నారు.కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐక్యతతోనే గౌడన్నల అభివృద్ధి

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగంగౌడ్**

**నంగునూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ఐక్యతతోనే గీత కార్మికులు అభివృద్ది సాధ్యమవుతుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగం గౌడ్ అన్నారు. ఈ నెల 10న సిద్దిపేటలోని మహా రేణుక ఎల్లమ్మదేవి గౌడ కళ్యాణ మండపంలో మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం, గౌడ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి జనసమీకరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నంగునూరు మండలంలో నర్మెట్ట గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 10న సిద్దిపేట పట్టణంలో గౌడ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో ఉర్రూటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో గౌడ సంఘం సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గీత కార్మికులు ఎదుర్కుంటున సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు పోయి సమస్యల పరిష్కరించు కుందమన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరు నల్ల పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కోల మహేందర్ గౌడ్, సంఘం నాయకులు రంగు రాజు గౌడ్, గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు ఉప్పలయ్య గౌడ్, మహేందర్ గౌడ్, చంద్రం గౌడ్, రాములు గౌడ్, రాజు గౌడ్, సత్తయ్య గౌడ్, పోచయ్య గౌడ్, దశరతం గౌడ్, పరుశురాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐగా రఘుపతి బాధ్యతల స్వీకరణ

**రాయపోల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** రాయపోల్ నూతన ఎస్ఐ గా రఘుపతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రఘుపతి మాట్లాడుతూ, రాయపోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పెద్దమ్మ ఆలయంలో ముదిరాజు మహిళలు ప్రత్యేక పూజలు

**చిన్నకోడూర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** శ్రావణమాసం చివరి శుక్రవారం పురస్కరించుకుని శుక్రవారం చిన్నకోడూర్ మండల కేంద్రంలో ముదిరాజు మహిళలు పెద్దమ్మ ఆలయంలో పెద్దమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మదారి దర్శం తీసుకుని అన్నధానాన్ని స్వీకరించారు.



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిది

**జూనియర్ సివిల్ జడ్జి అనిత**

**నర్సాపూర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిదని జూనియర్ సివిల్ జడ్జి కె.అనిత అన్నారు. శుక్రవారం నర్సాపూర్ కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి కె.అనిత మొక్కలను నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ పుట్టిన రోజు నాడు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. అదేవిధంగా అనుమతులు లేకుండా ఎవరూ చెట్లను నరకరాదని చెప్పారు. ఒక వేళ చెట్లను నరికినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ నెల 9 న మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో మెగా లోక్ అదాలత్ నిర్వహించి రాజీచేసి కేసులను కొట్టి వేయడం జరుగుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, లీగల్ సర్వీస్ సిబ్బంది కోర్టు కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



భూమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తదితరులు

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** తొలి, మలిదశ తెలంగాణ పోరాటాలలో కీలక భూమిక పోషియడంతోపాటు తన పాటలతో తెలంగాణ జాతిని ఏకం చేసిన మహోన్నత వ్యక్తి గద్దర్ అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పట్టణ పరిధిలోని బస్టాండ్ సమీపంలో రూ. 30 లక్షల సొంత నిధులచే ఏర్పాటు చేయనున్న 11 అడుగుల కాంస్య విగ్రహ ఏర్పాటుకు శుక్రవారం శాసనమండలి మాజీ చైర్మెన్ భూపాల్‌రెడ్డితో కలసి ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొదటిసారిగా పటాన్‌చెరులో 11 అడుగుల గద్దర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు.సాధారణ బుర్రకథ కళాకారుడుగా ప్రారంభమైన గద్దర్ కళాజీవితం, విప్లవ రాజకీయాలతో మమేకమై అనంతర కాలంలో తెలంగాణ సాధన కోసం సాగిన ఉద్యమంలో సాంస్కృతిక పోరాటంలో ఉన్నత స్థాయికి చేరిందన్నారు. అతి త్వరలోనే విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఏఎంసీ చైర్మెన్ విజయ్‌కుమార్, ఆత్మకమిటీ చైర్మెన్ కుమార్‌గౌడ్, జడ్పీ వైస్ చైర్మెన్ ప్రభాకర్, జడ్పిటీసీ సుప్రజా వెంకట్‌రెడ్డి, దళిత సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కొండపాక, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** గ్రామానికి చెందిన చెక్క నర్సవ్వ అనారోగ్యంతో మృతి చెందగా సమాచారం తెలుసుకున్న తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్ శుక్రవారం స్థానిక నాయకులచే బాధిత కుటుంబానికి రూ॥ 10 వేల ఆర్థిక సహాయం అందించారు.

## మత్స్యకారుల ఆర్థిక అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అన్ని వర్గాల ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా సిఎం కేసిఆర్ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై 3 లక్షల చేపపిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కోట్లరూపాయలు వెచ్చించి ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడంతో పాటు, మార్కెటింగ్ సౌకర్యం అందిస్తోందని తెలిపారు. ఈ సదవకశాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్థికంగా అభివృద్ది చెందాలని వారు కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ మత్స్య సహకార సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాల ద్వారా మత్స్యకారులు ఎంతో అభివృద్ది చెందడం సంతోషకరమన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఏఎంసీ చైర్మెన్ విజయ్‌కుమార్, ఆత్మకమిటీ చైర్మెన్ కుమార్‌గౌడ్, మత్స్య శాఖ జిల్లా అధికారి సతీష్, నగేష్, నివర్తి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సాకి చెరువులో చేపలు వదులుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



బాధితుడికి సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న సునీతారెడ్డి తదితరులు

## ఆపదలో ఆపన్నహస్తం 'సిఎం సహాయనిధి'

**రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి**

**నర్సాపూర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న పేదలకు సిఎం సహాయనిధి పథకం అపన్నహస్తమని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. గురువారం క్యాంపు కార్యాలయంలో బాధితులు నర్సాపూర్ టౌన్ ఎన్‌జివోస్ కాలనీకి చెందిన సిహెచ్ సాయికిరణ్‌కు లక్ష రూపాయిల సిఎంఆర్ఎఫ్ చెక్కును కౌన్సిలర్ పంబళ్ళ రాంచందర్‌కు అందజేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించేందకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సత్యంగౌడ్, బోగ చంద్ర శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, దావుద్, మహ్మద్, జీవన్‌రెడ్డి, లింగం తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



ఎంఈఓ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

**నర్సాపూర్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** ఎన్నో సంవత్సరాలుగా విద్యా వ్యవస్థలో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సిఆర్‌పి యూనియన్ మండల అధ్యక్షులు భైరవరెడ్డి అన్నారు. శుక్రవారం ఎంఈఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఈఓ కార్యాలయంలో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్న తమను రెగ్యులర్ చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి విద్యాశాఖలో విలీనం చేయాలన్నారు. చాలీచాలని జీతంతో కాలం వెళ్లదీస్తున్నామని, ఎన్నో సంవత్సరాల నుంచి వేచి చూస్తున్నా తమను ప్రభుత్వం గుర్తించడం లేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించాలని కోరారు. ఈ నెల10 వరకు నిరవధిక సమ్మె, 11 నుండి పూర్తిస్థాయి సమ్మె చేయడం జరుగుతందని తెలిపారు. సమగ్ర శిక్ష పరిధిలోగల సిఆర్‌పి, టిటిఐసిసిఓలు, ఐఆర్‌పి మెసెంజర్,కెజిబి సిబ్బంది ఉన్నారు అనంతరం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు తరిలి వెళ్లారు. కార్యక్రమంలో భైరవరెడ్డి, పాపయ్య, భార్గవి, విశ్వకాంత్, హరి కృష్ణ, సుజాత, రూప.సుధాకర్‌గౌడ్,గోపాల్ తదితరులున్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

**అల్లాదుర్గం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేయాలని జిల్లా మెసెంజర్ సంఘాల అధ్యక్షులు బి. రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్రశిక్ష ఉద్యోగులు విద్యాశాఖ పరిధిలోని ఏడు విభాగాల్లో 27వేల మంది సిబ్బంది ఏళ్ల తరబడి పని చేస్తున్న దక్కని కనీస వేతనాలు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కాంట్రాక్టు ఉద్యోగులుగా కొన్ని సంవత్సరాల తరబడి పనిచేస్తున్న క్రమబద్దీకరణకు నోచుకోలేకపోయామని అన్నారు. విద్య మన హక్కు అందరూ చదవాలి. అందరూ ఎదగాలి అనే నినాదంతో ఏర్పడిన సర్వశిక్ష అభియాన్‌లో దశాబ్ద కాలంగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనాలు అందని ద్రాక్షలా ఉండిపోయాయని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలు అమలు చేసి రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.అంతేకాకుండా మహిళా ఉద్యోగులందరికీ వేతనంలో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలని, విద్యాశాఖలో చేపట్టే ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో వెయిటేజ్ కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## క్యాన్సర్ చికిత్స కోసం ఆర్థిక సహాయం

**కొండపాక, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** దుద్దెడ గ్రామానికి చెందిన పల్లె అమూల్య క్యాన్సర్‌తో బాధపడుతున్న విషయన్ని తెలుసుకున్న ఆదే గ్రామానికి చెందిన అనంతుల నరేందర్ చికిత్స నిమిత్తం శుక్రవారం రూ॥ 5 వేలను ఆర్థిక సహాయంగా అందించారు. అదేవిధంగా 6వ వార్డు మెంబర్ తులసి భవానినాగరాజు రూ॥ 5 వేలు, శ్రీరాం యూత్ సభ్యులు రూ॥ 5 వేలు అందించారు.కార్యక్రమాల్లో సర్పంచ్ అరెపల్లి మహదేవ్‌గౌడ్, ఆర్‌బిఎస్ మండల కో ఆర్డినేటర్ ర్యాగల్ల దుర్గయ్య, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్, భాకీ ప్రభాకర్, ఎంపిటిసి గురజాడ బాలాజీ, మాజీ సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి అధ్యక్షురాలు స్వప్న

## సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యం : ఎంపిపి

**టేక్మాల్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** మండల పరిషత్ కార్యాలయంలో మూడు రోజులుగా జరుగుతున్న వివాదానికి తెరపడింది. అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య సయోధ్య కురదక ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకుని పత్రికలలో కథనాలు వచ్చిన విషయం తెల్సిందే. శుక్రవారం ఎంపిపి కార్యాలయంలో కార్యదర్శులు ప్రజాప్రతినిధులు సమావేశమై వివాదాలకు తెరదించారు. అనంతరం ఎంపిపి అధ్యక్షురాలు స్వప్న విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులతో ఎంపిడిఓతో మాట్లాడి మండల పరిషత్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించకున్నామన్నారు. సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యమని ఆమె అన్నారు. సమావేశంలో ఎంపిడిఓ భారతీ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు శ్వేత, టేక్మాల్ సర్పంచ్ సుప్రజ, నాయకులు శేఖర్‌రెడ్డి, రవి,అశోక్‌లతో పాటు తదితరులున్నారు.

## పారిశుధ్య పనులపై దృష్టి పెట్టండి : డిఎల్‌పివో

**టేక్మాల్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** పారిశుధ్య పనులపై దృష్టి పెట్టాలని పంచాయతి కార్యదర్శులకు డిఎల్‌పివో రాజేంద్రప్రసాద్ సూచించారు. శుక్రవారం టేక్మాల్ ఎంపిపి సమావేశ మందిరంలో ఆయన మాట్లాడుతూ వర్షాకాల దృష్ట్యా గ్రామాల్లోనమురికి పేరుకు పోయి ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. దీని నివారణకు పంచాయతి కార్యదర్శులు స్థానికంగా ఉండి మురికి కాల్వల్లో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించాలన్నారు. అలాగే సమయ పాలన పాటించాలన్నారు. ఉదయం 8 గంటలకు గ్రామ పంచాయతీకి రావాలని మధ్యాహ్నం 4 గంటల వరకు ఉంటూ సమస్యల పరిష్కరానికి కృషి చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఎంపిపి అధ్యక్షులు స్వప్న, ఎంపిడిఓ భారతీ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు శ్వేత, టేక్మాల్ సర్పంచ్ సుప్రజ, తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్పీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న సిఆర్పిలకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు రమేష్‌చారి డిమాండ్ చేశారు. శుక్రవారం చిన్నశంకరంపేటలో మండల ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌తో కలిసి వారు మాట్లాడారు. సిఆర్పిల జీతాలను వెంటనే పెంచాలని, ఉద్యోగాలను క్రమ బద్దీకరించాలన్నారు. చాలీచాలని జీతం అందించి ప్రభుత్వం వారి నుండి ఎక్కువ పనులను చేయించుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వం ఇకనైనా వారి సేవలను గుర్తించి న్యాయం చేయాలని రమేష్‌చారి డిమాండ్ చేశారు.

## లబ్ధిదారుడికి సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

**మర్కుక్, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త):** మండల కేంద్రానికి చెందిన మస్కూరి చిన్నయాదయ్య ప్రైవేట్ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు సహకారంతో మంజూరైన రూ.60వేల చెక్కును శుక్రవారం లబ్ధిదారునికి సర్పంచ్ భాస్కర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు సిఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నాని, బాబు, వెంకటేష్, పుట్ట జహంగీర్, ప్రసాద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ

**మర్కుక్, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని వర్ధరాజ్‌పూర్ గ్రామానికి చెందిన మండల కో-ఆప్షన్ సభ్యురాలు లక్కాకుల సాహెర నరేష్ దంపతుల కుమారుడి వివాహానికి ఎమ్మెల్సీ యాదవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయనతోపాటు మాజీ హౌజింగ్ కార్పోరేషన్ చైర్మన్ భూంరెడ్డి, మాజీ జెడ్‌పిటిసి సింగం సత్తయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ప్రవీణ్, సర్పంచ్ స్వరూప మల్లేశం, మాజీ సర్పంచ్ వైకుంఠం, నాయకులు మంత్రం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

### ఎఫ్‌డిసి చైర్మన్...

**మర్కుక్, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ గ్రామ సర్పంచ్ లక్ష్మి రాములుగౌడ్ అన్న కూతురు భార్గవి వివాహానికి రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండల్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత

**రాయపోల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన అయ్యగల్ల సంతోష్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తప్పెటి సుధాకర్ పరామర్శించి నిత్యావసర సరుకులతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి సహాయం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నీరుడి నర్సింలు, నరేష్, బండ్ల స్వామి, అయ్యగల్ల స్వామి, నర్సింలు, లక్ష్మణ్, శ్రీను పాల్గొన్నారు

## మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దు

**ఎస్ఐ భువనేశ్వర్‌రావు**

**దబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** అధికంగా కురుస్తున్న వర్షల వల్ల వాగులు, చెరువుల్లో నీరు పొంగుతున్న వేళ మత్స్య కారులు చేపల వేటకు వెళ్లవద్దని ప్రజలను కోరారు. శుక్రవారం భూంపల్లి ఎస్ఐ భువనేశ్వర్‌రావు మాట్లాడుతూ మూడు రోజులుగా అధికంగా కురిసిన వర్షాల వల్ల వాగుల్లో, చెరువుల్లో నీటి ప్రవాహం అధికంగా ఉందన్నారు. నీటి ప్రవాహం అధికంగా ఉన్న సమయంలో మత్స్యకారులు, ప్రజలు చేపల వేటకు వెళ్లవద్దన్నారు. చేపల వేటకు వెళ్లి విలువైన ప్రాణాలు కోల్పోయి కుటుంబానికి కన్నీటిని మిగిల్చావద్దన్నారు. వర్షం సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**దబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** చేపల వేటకు వెళ్లి ఓ వ్యక్తి చెరువులోపడి మృతి చెందిన సంఘటన అక్బర్‌పూట-భూంపల్లి పరిధిలో జరిగింది. భూంపల్లి ఎస్ భువనేశ్వర్‌రావు కథనం ప్రకారం... అక్బర్‌పేట భూంపల్లి మండలం ఎనగుర్తి గ్రామానికి చెందిన పిట్ల రాములు (55) వ్యవసాయంతోపాటు చేపల పట్టుకుని అమ్ముకుంటూ జీవనం సాగించేవాడు. బుధవారం సాయంత్రం చిట్టాపూర్ గ్రామ శివారులోగల కూడవెల్లి వాగులో చేపలు పట్టడానికి వెళ్లాడని, తర్మకోల్ తెప్పపై కూర్చుని వల వేస్తున్న క్రమంలో వరద ఒక్కసారిగి పెరగడంతో తెప్పపై కూర్చున రాములు ప్రమాదవశత్తు నీటిలో పడిపోయాడన్నారు. విషయం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది మృతదేహంకోసం వాగులో గాలించగా శుక్రవారం తెల్లవారుజామున కూడవెల్లి వాగు పాత వంతెన వద్ద నీటిలో రాములు మృత దేహం కనిపించింది. మృతదేహాన్ని నీటి నుండి బయటికి తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. మృతుడి భార్య బాలమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ భువనేశ్వర్‌రావు తెలిపారు.

## పాముకాటుకు యువకుడు మృతి

**దబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** పాము కాటుకు ఓ యువకుడు మృతి చెందిన సంఘటన అక్బర్‌పేటభూంపల్లి మండలం ఎనగుర్తి గ్రామంలో జరిగింది. భూంపల్లి ఎస్ఐ భువనేశ్వర్ రావు కథనం ప్రకారం... మండల పరిధిలోని ఎనగుర్తి గ్రామానికి చెందిన ఎనగుర్తి బాబు(28) పేయింటిగ్ పనిచేసే వాడు. ఆగస్ట్ 31న రాత్రి సమయంలో భోజనం చేసి ఇంటి మందున్న ఇసకలో పడుకున్నాడు. ఇదే సమయంలో బాబు మెడపై నల్ల చెడుగు పాము కరవగా కుటుంబ సభ్యులు అదే రాత్రి 108 వాహనంలో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి సమయంలో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుని తండ్రి సత్తయ్య ఫిర్యాదు మేరకు నల్ల చెడుగు పాము కరవడంతోనే నా కొడుకు ఎనగుర్తి బాబు మృతి చెందాడని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని భూంపల్లి ఎస్ఐ తెలిపారు.

# గురుకుల పాఠశాలను అల్లాదుర్గంలోనే ఏర్పాటుచేయాలి

**అల్లాదుర్గం సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** మంజూరైన గురుకుల పాఠశాలను అల్లాదుర్గంలో వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వ పాఠశాల, కళాశాల విద్యార్థులు స్వచ్ఛందంగా ర్యాలీ నిర్వహించారు. వీరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి అల్లాదుర్గంలోని ప్రధాన వీధులగుండా ర్యాలీ నిర్వహిస్తూ స్థానిక బస్టాండ్ వరకు కొనసాగింది. అల్లాదుర్గంకు మంజూరైన గురుకుల పాఠశాలను వెంటనే ప్రారంభించాలని విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ సందర్బంగా స్థానిక బస్టాండ్‌లో విద్యార్థిని, విద్యార్థులు మానవహారం ఏర్పాటుచేసి తమ నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా ఇక్కడ మంజూరైన గురుకుల పాఠశాలను ఇక్కడ ఏర్పాటు చేయకుండ సంగారెడ్డి జిల్లాలోని పటాన్‌చెరు ప్రాంతంలోని ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నించారు. గురుకుల పాఠశాలను నేడు పటాన్‌చెరు ప్రాంతం నుండి తీసుకువచ్చి సంగారెడ్డి జిల్లాలోని వటుపల్లిలో ఏర్పాటు చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రయత్నం చేస్తున్నారని తెలిసిందని ఇలా చేస్తే మండలానికి అన్యాయం చేసి వారు కాదా అని వారు ప్రశ్నించారు.

అభివృద్దిలో పూర్తిగా వెనకబ డిన అల్లాదుర్గం మండలాన్ని అభివృద్ది చేయవల సిన నాయకులు ఇక్కడ మంజూరైన గురుకుల పాఠశాలను వేరే ప్రాంతానికి తరలించడంపై మండి పడ్డారు. ఇక్కడి విద్యార్థులపై వివక్ష చూపడం ఏమి టని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇక్కడ మంజూరైన గురుకుల పాఠశాలను వెంటనే ప్రారంభించేలా చూడాలని, లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



అల్లాదుర్గంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు